GV MALL
shop & celebrate
TELANGANA | ANDHRAPRADESH | KARNATAKA



ప్రజా

# రిపబ్లిక్

ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్
Evening 6PM

సంపుటి (Volume): 1 ✦ సంచిక (Issue): 63 ✦ Published From: నంద్యాల (Nandyal) ✦ పేజీలు 4 ✦https:www.prajarepublic.com ✦ వెల - 1/-    ఆదివారం 06 అక్టోబర్ 2024

RNI No: APTEL/2023/87888    Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole

## ఉద్యోగభద్రత కల్పించండి.. పవన్ను కలిసిన ఏపీఆర్డబ్ల్యూఎస్ ల్యాబ్ ఉద్యోగులు

**ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ పలువురు ఉద్యోగులు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు.**



అమరావతి, అక్టోబర్ 6 (రిపబ్లిక్ న్యూస్): ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ పలువురు ఉద్యోగులు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. గ్రామీణ నీటిసరఫరా విభాగంలో పనిచేస్తున్న ఇంటర్నల్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ లేబరేటరీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు ఆదివారం మంగళగిరి కేంద్ర కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రిని కలిశారు. రాజకీయ ఒత్తిళ్లతో తమను ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని. 3 నెలలుగా జీతాలు ఇవ్వలేదని పవన్ దృష్టికి తెచ్చారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తామని, పెండింగ్ జీతాలు క్లియర్ చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని పవన్ హామీ ఇచ్చారు. ఉద్యోగం తిరిగి ఇప్పించి ఆదుకోవాలంటూ సుజన కుమారి అనే దివ్యాంగురాలు పవన్ కల్యాణ్ విజ్ఞప్తి చేశారు. కడప జిల్లా కమలాపురం ల్యాబ్లో గత పదేళ్లుగా హెల్పర్గా పని చేస్తున్న తనను 3 నెలల క్రితం విధులు నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టుకతో ఒక కిడ్నీ లేదని, బరువు పనులు చేయలేనని తెలిపారు. ఏ ఆధారం లేని తనకు తిరిగి ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నారు. వెంటనే అధికారులతో ఈ విషయమై మాట్లాడతానని ఉపముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

## చిన్నారి హత్య.. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన సీఎం చంద్రబాబు

చిత్తూరు జిల్లా పుంగనూరులో హత్యకు గురైన చిన్నారి కుటుంబానికి సీఎం చంద్రబాబు దైర్యం చెప్పారు.



పుంగనూరు, అక్టోబర్ 6 (రిపబ్లిక్ న్యూస్): చిత్తూరు జిల్లా పుంగనూరులో హత్యకు గురైన చిన్నారి కుటుంబాన్ని మంత్రులు వంగలపూడి అనిత, ఫరూక్, రాంప్రసాదొడ్డి పరామర్శించారు. సీఎం చంద్రబాబు.. చిన్నారి తండ్రితో ఫోన్లో మాట్లాడారు. ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయనకు ధైర్యం చెప్పారు. అనంతరం హెూం మంత్రి అనిత మీడియాతో మాట్లాడుతూ.. ఈ హత్య కేసులో ఐదుగురు అనుమానితులను గుర్తించామన్నారు. వారిని అరెస్టు చేసి, చట్టప్రకారం శిక్షిస్తామని చెప్పారు. చిన్నారిని అత్యాచారం చేశారంటూ వస్తున్న వార్తలు అవాస్తవమని స్పష్టం చేశారు. శవపరీక్ష నివేదికలోనూ ఆ ప్రచారం అవాస్తవమని తేలినా, వైకాపా నాయకులు మాత్రం రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

## 2 కేజీల బంగారం, 287 సెల్ఫోన్ల రికవరీ.. బాధితులకు అప్పగించిన విశాఖ పోలీసులు

**విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెప్టెంబరులో జరిగిన చోరీలకు సంబంధించి రూ.44 లక్షల విలువైన 287 సెల్ఫోన్లు, 2.2 కేజీల బంగారు ఆభరణాలను రికవరీ చేశారు.**




విశాఖ, అక్టోబర్ 6 (రిపబ్లిక్ న్యూస్): విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెప్టెంబరులో జరిగిన చోరీలకు సంబంధించి భారీ మొత్తంలో రికవరీ చేసినట్లు కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు. రూ.44 లక్షల విలువైన 287 సెల్ఫోన్లు, 2.2 కేజీల బంగారు ఆభరణాలను రికవరీ చేసినట్లు వెల్లడించారు. మొత్తం 73 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. రికవరీ చేసిన బంగారు ఆభరణాలు, సెల్ఫోన్లు, నగదును విశాఖ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో ఫిర్యాదుదారులకు అందజేశారు. రూ.1.84 లక్షల నగదు చోరీ కేసును కేవలం 24 గంటల్లోనే ఛేదించి, బాధితుడికి తిరిగి ఇచ్చినట్లు బాగ్చి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో రికవరీ చేసిన వస్తువులను ఫిర్యాదుదారులకు తిరిగి ఇవ్వడానికి కొన్ని చట్టపరమైన ఇబ్బందులు ఉండేవన్నారు. ఇప్పుడు ప్రభుత్వ చొరవతో ఫిర్యాదు దారులకు వాటిని వెంటనే అందించే వీలు కలుగుతోందని చెప్పారు.

## హంస వాహనంపై శ్రీమలయప్పస్వామి

**తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన శనివారం రాత్రి శ్రీమలయప్పస్వామి హంస వాహనంపై వీణ ధరించి సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.**



తిరుపతి: అక్టోబర్ 6 (రిపబ్లిక్ న్యూస్): తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన శనివారం రాత్రి శ్రీమలయప్పస్వామి హంస వాహనంపై వీణ ధరించి సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. హంస వాహన సేవలో స్వామి జ్ఞానమూర్తిగా ప్రకాశిస్తారు. ఉదయం చిన్నశేష వాహనంపై మురళీకృష్ణుడి అలంకారంలో స్వామివారు ఊరేగారు.

## అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు: భట్టి విక్రమార్క

రాష్ట్రంలో చాలా రెసిడెన్షియల్ స్కూళ్లకు సొంత భవనాలు లేవని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు.




హైదరాబాద్, అక్టోబర్ 6 (రిపబ్లిక్ న్యూస్): రాష్ట్రంలో చాలా రెసిడెన్షియల్ స్కూళ్లకు సొంత భవనాలు లేవని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పేద విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య అందించాలని నిర్ణయించామని చెప్పారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, కాంప్లెక్స్ ల అంశంపై ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతికుమారి, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం డిప్యూటీ సీఎం, మంత్రులు మీడియాకు వివరాలు వెల్లడించారు."ప్రతి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మించాలని నిర్ణయించాం. వీటిని అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతాం. ఇవి దేశానికే ఆదర్శంగా ఉంటాయి. దసరా కంటే ముందే నిర్మాణానికి భూమి పూజ చేస్తాం. గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు భారీగా నిధులు కేటాయిస్తున్నాం. త్వరగా నిర్మాణ పనులు పూర్తిచేయాలని సీఎం ఆదేశించారు. రెసిడెన్షియల్ స్కూళ్లలో వసతులు సరిగా లేవు. రాష్ట్రవ్యాప్తంగా 1,023 స్కూళ్లు ఉండగా.. వాటిలో ప్రస్తుతం 600కు పైగా సొంతభవనాలు లేవు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి ఈ ఏడాది రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తాం"అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

## అమరావతి డ్రోన్ సమ్మిట్.. లోగో విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం

**అమరావతి డ్రోన్ సమ్మిట్ ఘనంగా నిర్వహించేందుకు ఏపీ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 22, 23 తేదీల్లో దీన్ని నిర్వహించనున్నారు.**




విజయవాడ, అక్టోబర్ 6 (రిపబ్లిక్ న్యూస్): ఈ నెల 22, 23 తేదీల్లో 'అమరావతి డ్రోన్ సమ్మిట్' ఘనంగా నిర్వహించేందుకు ఏపీ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. గుంటూరు జిల్లా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్లో రెండు రోజులపాటు జరిగే సమ్మిట్కు సీఎం చంద్రబాబు సహా కేంద్ర పౌర విమానయాన శాఖ కార్యదర్శి ఉమ్లున్మాంగ్ వుల్నమ్ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి లోగో, వెబ్సైట్ను రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి సురేశ్ కుమార్, ఏపీ డ్రోన్స్ కార్పొరేషన్ ఎండీ దినేష్ కుమార్ విజయవాడలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేశ్ కుమార్ మాట్లాడుతూ.. డ్రోన్ సాంకేతికత - వినియోగం, దానివల్ల ఎదురయ్యే సవాళ్లు వంటి అంశాలపై సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు. ఏ విభాగాల్లో డ్రోన్లు వాడి మెరుగైన సేవలు పొందవచ్చనే విషయాలపై అన్ని ప్రభుత్వ విభాగాల నుంచి ప్రతిపాదనలు తీసుకున్నామని, వీటి రూపకల్పనపై చర్చిస్తామన్నారు.దేశవ్యాప్తంగా ఉన్న అన్ని డ్రోన్ తయారీ సంస్థలు, డ్రోన్ తయారీ నిపుణులు సమ్మిట్లో పాల్గొంటారని అధికారులు తెలిపారు. సమ్మిట్కు వచ్చే వారు 'అమరావతి డ్రోన్ సమ్మిట్ వెబ్సైట్లో ఈనెల 15 వరకు ఉచితంగా రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చన్నారు. విజయవాడలో హ్యాకథాన్ను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 22న దేశంలో ఎక్కడా జరగని విధంగా 5 వేల డ్రోన్లతో విజయవాడ బరం పార్కులో డ్రోన్ షో నిర్వహిస్తామని తెలిపారు. భారీ డ్రోన్ షోను ప్రజలు ఉచితంగా వీక్షించవచ్చన్నారు. అత్యాధునిక సేవలందించే డ్రోన్లు తయారు చేసిన వారికి ప్రత్యేక నగదు ప్రోత్సాహకాలు ఇస్తామని చెప్పారు. ఎంపికైన డ్రోన్కు ప్రథమ బహుమతి రూ.3 లక్షలు, ద్వితీయ బహుమతి రూ.2 లక్షలు, తృతీయ బహుమతి రూ. లక్ష అందిస్తామన్నారు. డ్రోన క్యాపిటల్ ఏపీ మారాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమని, దీన్ని నెరవేర్చడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డ్రోన్ సమ్మిట్లో ప్రజలు, విద్యార్థులు, నిపుణలు, తయారీ దారులు ఎవరైనా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకుని పాల్గొనవచ్చన్నారు.

## హైదరాబాద్‌లో వర్షం.. పలుచోట్ల ట్రాఫిక్ జామ్

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది.



హైదరాబాద్, అక్టోబర్ 6 (రిపబ్లిక్ న్యూస్): నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. బహదూర్పల్లి, సూరారం, జీడిమెట్ల, కూకట్పల్లి, మేడ్చల్, దుండిగల్ తదితర ప్రాంతాల్లో మోస్తరు వర్షం కురిండి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పలు చోట్లు ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆదివారం సాయంత్రం కుటుంబ సభ్యులతో కలిసి బయటకు వెళ్లామనుకున్నవారికి నిరాశ ఎదురైంది.

## 98 శాతం వరద బాధితుల ఖాతాల్లో పరిహారం జమ:ఏపీ ప్రభుత్వం

అమరావతి, అక్టోబర్ 6 (రిపబ్లిక్ న్యూస్): వరద బాధితుల్లో ఇప్పటి వరకు 98 శాతం మందికి పరిహారం జమ చేసినట్లు ఏపీ ప్రభుత్వం తెలిపింది. కేటాయించిన రూ.602 కోట్ల పరిహారంలో రూ.18 కోట్లు మాత్రమే మిగిలినట్లు వెల్లడించింది. సాంకేతిక కారణాలతో వరద సాయం అందని 2 శాతం మంది ప్రజల ఖాతాల్లో సోమవారం నగదు జమచేయనున్నట్లు తెలిపింది. ఆధార్ అనుసంధానం సహా పలు కారణాలతో ఇప్పటికీ పరిహారం పొందని ఒక్కో కుటుంబానికి నగదు బదిలీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం కలెక్టర్లకు అప్పగించింది. ఎన్టీఆర్ జిల్లాలో 15 వేలు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 4,620 కుటుంబాలతో సహా ఇతర జిల్లాల్లో బాధిత ప్రజలకు జిల్లా అధికార యంత్రాంగం ద్వారా అకౌంట్లతో డబ్బులు జమ చేయనుంది.

## స్థల వివాదం.. సొంత బాబాయ్ హత్య

**కుటుంబంలో నెలకొన్న స్థలవివాదాల నేపథ్యంలో కొందరు తండ్రి వయసు వ్యక్తిపై కర్రలతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన బాపట్ల జిల్లా నగరం మండలం దాసరిపాలెం శివారులో జరిగింది.**

రేపల్లె, అక్టోబర్ 6 (రిపబ్లిక్ న్యూస్): కుటుంబంలో నెలకొన్న స్థలవివాదాల నేపథ్యంలో సొంత బాబాయ్నే కొందరు కర్రలతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన బాపట్ల జిల్లా నగరం మండలం దాసరిపాలెం శివారులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన భూషయ్య (48), ఆయన ఇద్దరు సోదరుల కుమారులకు మధ్య ఇంటి స్థలం విషయంలో గత కొంతకాలంగా గొడవ జరుగుతోంది. వీటితోపాటు ఇరుకుటుంబాల మధ్య చిన్న మనస్పర్థలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే శనివారం రాత్రి భూషయ్యకు, ఆయన సోదరుల కుమారులకు మధ్య మాటామాటా పెరిగింది. దీంతో కోపోద్రిక్తులైన వారు కర్రలతో భూషయ్యపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన ఆయనను కుటుంబసభ్యులు జీజీహెచ్కు తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిజాంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



## విశాఖ డెయిరీ పాలకమండలిని రద్దు చేయాలి : జనసేన నేత మూర్తియాదవ్

**విశాఖ డెయిరీని ఆడారి కుటుంబం దోచుకుంటోందని జనసేన నేత మూర్తియాదవ్ ఆరోపించారు.**

విశాఖ, అక్టోబర్ 6 (రిపబ్లిక్ న్యూస్): విశాఖ డెయిరీని ఆ సంస్థ చైర్మన్ ఆడారి ఆనంద్ కుటుంబం దోచుకుంటోందని జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్ ఆరోపించారు. వెంటనే ఆ సంస్థ పాలకవర్గాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో మూర్తియాదవ్ మాట్లాడారు. "లాభాల్లో ఉన్న విశాఖ డెయిరీ తొలిసారి నష్టాల్లోకి వెళ్లింది. పాడి రైతుల కష్టాన్ని ఆడారి ఆనంద్ దోచుకుంటున్నారు. విశాఖ డెయిరీ ఆస్తులను కొట్టేశారు. డెయిరీ పాలకవర్గం సభ్యులపై ఈడీ, సీబీఐలతో విచారణ చేయించాలి. గత ఎన్నికల్లో ఈ డెయిరీ నిధులను జగన్కు అందించారు. విశాఖ డెయిరీ వ్యవహారాలపై సీఎం చంద్రబాబు దృష్టి పెట్టాలి" అని మూర్తియాదవ్ కోరారు.




printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com


# తెలుగుతమ్ముళ్ళ ఆరాచకం

- పచ్చని పాల కొమ్మ చెట్టు నరికివేత
- స్థలంను కబ్జా చేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం
- డాక్యుమెంట్లలో సర్వే నెంబర్ ఒకటి అప్రూవల్‌లో మరోకటి
- సర్వే నెంబర్లతో ఎల్‌టిపి ఇంజినీర్ మాయాజాలం
- అధికార పార్టీ అండ,దండకు అప్రూవల్ ఇచ్చిన మున్సిపాల్టీ అధికారులు
- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన శరావేగంగా అక్రమ నిర్మాణ పనులు
- ఉద్యమాలకు సిద్ధమవుతున్న హైందవ సంఘాలు


**నంద్యాల అర్బన్ అక్టోబర్ 6 (రిపబ్లిక్ న్యూస్):** గత నెల రోజులుగా నంద్యాల పట్టణంలో పాలకొమ్మ చెట్టు రగడ సోషల్ మీడియాలో హల్‌ఛల్ చేస్తుంది. అంతే కాకుండా కౌన్సిల్ సమావేశంలో పాలకొమ్మ చెట్టు నరికివేసి దుకాణాలు అక్రమంగా నిర్మిస్తుంటే మున్సిపాల్టీ అధికారులు ఏమి చేస్తున్నారని సభ్యులు ప్రశ్నించడంతో పట్టణంలో సంచలనం సృష్టించింది. తెలుగుతమ్ముళ్ళ కబ్జాపై రిపబ్లిక్ న్యూస్ సమగ్ర కథనం.





మీ భూమి
Adangal Report
Survey No: 841
0.0000 | 0 | unknown | unknown | 0.0000 | 20000002
...04/10/2024 7:16 pm...


దిశలు:
తూర్పు : మున్సిపల్ కాంప్లెక్స్
పడమర : రోడ్డు
ఉత్తరం : గవర్నమెంటు వారి బైలు స్థలం
దక్షిణం : రోడ్డు
ఈ దిశలకు లోనైన తూ-ప:18అడుగులు;ఉ-ద:24అడుగులు గల (48చ॥గ॥లు) ఇందు
అర్థం రాశిన 24చ॥గ॥లు గల చ॥గ॥1కి రు.21,000/-ల ప్రకారం ఈ ఆస్తి విలువ రు.5,0
000/-లు ఈ ఆస్తి ఎన్.కె.రోడ్ ఏరియాకు చెంది స.నెం:888పి1లో కలదు.
4వ అయిటం:

పట్టణంలో హిందువులు పండుగలకు, వివాహాలకు శతాబ్దాలుగా పూజలుఅందుకుంటున్న పాలకొమ్మ చెట్టు తెలుగుతమ్ముళ్ళ కబ్జా చెరకు గురయ్యింది. సాయిబాబా ఆలయం సమీపంలోని నాగుల కుంటదేవాలయం వద్ద వందల సంవత్సరాలుగా పాలకొమ్మ చెట్టు వెలసింది. ఈ మహా వృక్షాన్ని హిందువులు సుంకులమ్మ, జంబులమ్మకు వేడుకలు చేసినప్పుడు బోనాలు తీసుకొనిపోయేటప్పుడు పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. హిందూ వివాహాలలో పాలకొమ్మ చెట్టుకు పూజ చేసిన అనంతరం చెట్టు కొమ్మను తీసుకొని ఊరేగింపుగా రావడం సాంప్రదాయంగా ఉంటుంది. 2017 సంవత్సరంలో మున్సిపాల్టీ అధికారులు రోడ్ల విస్తరణ చేపట్టినప్పుడు కూడా దేవాదాయ శాఖకు చెందిన నాగులకుంట శివాలయం, సమీపంలోని పాలకొమ్మ చెట్టును కొట్టకుండా విస్తరణ చేయడం జరిగింది. కానీ అప్పటి అధికారంలో ఉన్నతెలుగుతమ్ముడు , అప్పటి కౌన్సిలర్ కన్నుఈ పాలకొమ్మచెట్టుపై పడింది. వెంటనే కోట్ల విలువ చేసే ఈ స్థలంపై రిజిస్టర్ డాక్యుమెంట్లు సృష్టించి రాత్రికి రాత్రి పచ్చని పాలకొమ్మ చెట్టును కొట్టి వేయడం జరిగింది. వెంటనే నిర్మాణం పనులు మొదలు పెట్టిన మున్సిపల్ అధికారులు అడ్డుకోవడం జరిగింది. దీంతో 2022వ సంవత్సరంలో మున్సిపాల్టీలో టౌన్ ప్లాన్ సెక్షన్ ఉన్నతాధికారిని ప్రసన్నం చేసుకొని ఈ స్థలంపై అప్రూవల్‌కు పావులు కదపడం జరిగింది.



AuthorityOName : Nandyal Municipality
Application No. :1017/0211/B/Nan/NKR/2022
Owner Name.:1. VAKA RAMA PRASAD 2. VAKA VARA PRASAD 3. VAKA SIVA SANKAR
Application URL : https://apdpms.ap.gov.in:443/Bpamsclient/Common/AppDetails.aspx?dec=BZoWMlh9Sp6pQQKhTK+R038HgOyMJP8khAiDNuybl4z446RboGq5yd3D11y1JyJi


Forwarded to next level
It is submitted that the applicant has applied permission for proposed construction of ground floor and First floor residential building in, D.no:-: 2/430 at Nagula katta road,Nandyal.the applicant submitted drawing plans survey number 841 P but the Ownership documents survey number 888 P1 it observed that the town surveyor has submitted the report stating that the proposed site falls under 841p the same report is attached in the attachment section for kind perusal . Hence it is submitted to Higher Authorities kind perusal and approval as plans with usual conditions .

survey number and Submitted plan survey number. (A.) The applicant submitted drawing plans survey number :- 841 P but the Ownership documents survey number :- 888 P1 is not tallied. (B.) The submitted plan site extent is not tallied with Ownership documents. The applicant shall submit Shortfall documents:- 1.) Photographs showing access roads. 2.) Master plan extract indicating the site. 3.) Annexure-3 4.) Sign Drawing Plan Pdf And Apllication Form Of Owner 5.) Sign Drawing Plan Pdf And












అప్రూవల్ వచ్చే సమయానికి టౌన్ ప్లానింగ్ అధికారిపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డాక్యుమెంట్లలో ఉన్న సర్వే నెంబర్888పి పాలకొమ్మ చెట్టు సర్వే నెంబర్841 ఒకటి కాదని కొర్రి పెట్టి షాట్ ఫాల్ లో పెట్టడం జరిగింది. కానీ ఎన్‌డియే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ కబ్జారాయుడు మరోకసారి అధికార పార్టీ పలుకుబడిని ఉపయోగించి ఎల్‌టీపి ఇంజినీర్ సర్వేనెంబర్ల మాయాజాలంతో షాట్‌ఫాల్‌లో పెట్టిన అప్రూవల్‌నుఈ సంవత్సరం జూన్ 22వతేదిన కంప్యూటర్‌లో పెట్టించి ఆగమేఘాల మీద రెండు రోజులకే అప్రూవల్ చేయించడం మున్సిపాల్టీ అవినీతి లీలలకు నిదర్శనంగా నిలుస్తోంది. ఒకసారి అప్రూవల్‌కు అప్లై చేసిన తర్వాత షాట్‌ఫాల్ లో అధికారి పెడితే ఒక సంవత్సరంలోపు నిర్మాణం చేపట్టకపోతే తిరిగి అప్రూవల్‌కు దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది. కానీ రెండు సంవత్సరాలు గడిచిన అనంతరం సర్వేయర్ ఇచ్చిన పొజిషన్ సర్టిఫికేట్ లేకుండా, ఈ స్థలం సర్వే నెంబర్ రికార్డులను తనిఖీ చేయకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు అధికార పార్టీ అండ చూసుకొని లంచాలకు అలవాటు పడి గుడ్డిగా అప్రూవల్ ఎలా ఇస్తారని హైందవ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. కబ్జా గురి అయిన స్థలం సర్వే నెంబర్ 841 ప్రభుత్వ, దేవాదాయ శాఖ భూమిగా రికార్డులలో చూపెడుతున్న మున్సిపాల్టీ, రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులు నిర్మాణం జరుగుతుంటే నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరించడం దారుణమని ప్రజాసంఘాలు మండిపడుతున్నాయి.ఈ చెట్టు క్రింద చెప్పులు కుట్టుకొని జీవనం సాగించే శ్రామికులు తమకు ఉపాధి పోయిందని ఈ అక్రమ కట్టడంపై చర్యలు తీసుకోవాలని స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. దీంతో ఈ అక్రమ నిర్మాణం పనులను మరింత వేగవంతంగా చేయడం మొదలు పెట్టారు.ఇప్పటికైన మున్సిపాల్టీ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణంను కూల్చివేసి ఇక్కడ తిరిగి పాలకొమ్మ చెట్టును నాటి సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఉద్యమం తప్పదని హైందవ సంఘాలు హెచ్చరిస్తున్నాయి.

## చరిత్రలో నేటి ప్రత్యేకత

- **1860:** భారతీయ శిక్షాస్మృతి (ఇండియన్ పీనల్ కోడ్) చట్టమైన రోజు.
- **1892:** బ్రిటన్‌కు చెందిన చెందిన ఆంగ్ల కవి టెన్నిసన్ మరణం (జ.1809).
- **1893:** భారత ఖగోళ భౌతిక శాస్త్రవేత్త మేఘనాథ్ సాహా జననం (మ.1956).(చిత్రంలో)
- **1896:** తెలుగు రచయిత్రి కనుపర్తి వరలక్ష్మమ్మ జననం (మ.1978).
- **1942:** ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన గణాంకశాస్త్రజ్ఞుడు, ఆచార్యుడు బి.ఎల్.ఎస్.ప్రకాశరావు జననం.
- **1963:** నెహ్రూ జంతుప్రదర్శనశాల హైదరాబాదులో స్థాపించబడినది.
- **1967:** తెలుగు సినిమా దర్శకుడు చిత్తజల్లు పుల్లయ్య మరణం (జ.1898).
- **1974:** భారతదేశపు మాజీ రక్షణ మంత్రి వి. కె. కృష్ణ మేనన్ మరణం (జ.1896).
- **1981:** ఈజిప్టు మూడవ అధ్యక్షుడు అన్వర్ సాదత్ ఛాందసవాద సైనిక అధికారులచే హత్య చేయబడినాడు (జ.1918).
- **2012:** భారత స్వాతంత్ర్య సమరయోధుడు, నిజాం విమోచనోద్యమకారుడు భీంరెడ్డి సత్యనారాయణరెడ్డి మరణం (జ.1921)


భారతీయ శిక్షాస్మృతి


టెన్నిసన్



మేఘనాథ్ సాహా


వరలక్ష్మమ్మ


బి.ఎల్.ఎస్.ప్రకాశరావు


నెహ్రూ జంతుప్రదర్శనశాల


చిత్తజల్లు పుల్లయ్య


వి. కె. కృష్ణ మేనన్


అన్వర్ సాదత్


భీంరెడ్డి సత్యనారాయణరెడ్డి

రిపబ్లిక్ స్పోర్ట్స్

## రోహిత్ లేదా ధోనీ.. ఎవరు బెస్ట్ కెప్టెన్? శివమ్ దూబె తెలివైన సమాధానం!

**దిగ్గజ క్రికెటర్ల గురించి ప్రశ్నలు అడిగితే ఎలాంటి వారైనా ఇబ్బంది పడతారు. కానీ, శివమ్ దూబె మాత్రం తెలివిగా సమాధానం ఇచ్చాడు.**



భారత క్రికెటర్ శివమ్ దూబెకు ఓ చిక్కు ప్రశ్న ఎదురైంది. దానికి అతడి సమాధానం సోషల్ మీడియాలో అభిమాలను ఆకట్టుకుంది. అసలు ఆ ప్రశ్న ఏంటి? బంగ్లాదేశ్తో మూడు టీ20ల సిరీస్కు ఎంపికైనప్పటికీ గాయం కారణంగా శివమ్ దూబె వైదొలిగిన సంగతి తెలిసిందే. అతడి స్థానంలో తిలక్ వర్మను బీసీసీఐ ఎంపిక చేసింది. ఇటీవల 'కపిల్ శర్మ షో'లో దూబే పాల్గొన్నాడు. యాంకర్ కపిల్ శర్మ భారత క్రికెటర్ ఎదుట చిక్కు ప్రశ్న ఉంచాడు. ప్రస్తుత భారత సారథి రోహిత్ శర్మ, 'కెప్టెన్ కూల్' ఎంఎస్ ధోనీలో ఎవరి నాయకత్వాన్ని ఇష్టపడతావు? అని అడిగాడు. ఇలాంటి ప్రశ్న ఎదురైనప్పటికీ దూబె మాత్రం తెలివిగా సమాధానం ఇచ్చాడు. రోహిత్, సూర్యకుమార్, అక్షర్ పటేల్ కూడా ఈ కార్యక్రమంలో ఉండటం గమనార్హం. "నేను చెన్నై తరపున ఆడేటప్పుడు ఎంఎస్ ధోనీ నా బెస్ట్ కెప్టెన్. అదే నేను భారత్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు రోహిత్ బెస్ట్" అని జవాబు ఇవ్వడంతో అంతా నవ్వేశారు. దూబె సమయస్ఫూర్తిగా సమాధానం ఇచ్చాడని నెటిజన్లు ప్రశంసలు కురిపించారు. చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో శివమ్ దూబె ఆడుతున్న విషయం తెలిసిందే. ధోనీ సారథ్యంలో చాలా మ్యాచ్లు ఆడాడు.